ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం 12-11-2025
పేజీలు : 8



## బిచ్కుందను ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తా

3లో



# పిట్లం పోలీస్ స్టేషన్‌ను అకస్మాత్తుగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

○ సిబ్బంది పనితీరును స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

2లో





## యాసంగి సాగు కోసం 4 లక్షల ఎకరాల్లో ప్రణాళిక

○ జిల్లా వ్యవసాయశాఖ ఆధికారి మోహన్ రెడ్డి

నాగిరెడ్డిపేట్ ,నవంబర్ 11 (ప్రజాజ్యోతి): కామారెడ్డి జిల్లాలో యాసంగి సీజన్‌లో సుమారు 4 లక్షల 04,వేల 555 ఎకరాల్లో వివిధ పంటలు సాగు కోసం ప్రణాళికలు ఖరారు చేసినట్టు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన నాగిరెడ్డిపేట మండలం మాలుతుమ్మెద విత్తనోత్పత్తి క్షేత్రంలో నిర్వహించిన దాన్యం వేలం పాటలో పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో

తరువాయి 6లో



3లో

## ధాన్యం కొనుగోలు సజావుగా సాగేలా చూడాలి : జిల్లా కలెక్టర్

పైపులైన్ పనులు పూర్తిచేసి

# మిషన్ భగీరథ నీటిని వదిలిన అధికారులు



నిజామాబాద్ రూరల్, నవంబర్ 11 (ప్రజా జ్యోతి) : పైపులైను పనులను పూర్తిచేసి మంగళవారం రాత్రి మిషన్ భగీరథ త్రాగు నీటిని వదిలిన అధికారులు. నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం కొండూరు కప్పల వాగులో ఆగస్టు నెల 28 ఉదయం భారీ వర్షాలతో వాగు ఉధృతంగా ప్రవహించి మిషన్ భగీరథ త్రాగునీటి పైప్ లైన్ కొట్టుకపోవడంతో, సిరికొండ మండలంలోని గ్రామాలన్నీ త్రాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిషన్ భగీరథ అధికారులు వర్షాలు పడ్డ, ఒకపక్క నీటితో ఆటంకాలు ఎదురైనా, ఎట్టకేలకు పైపులై పూర్తి చేసి మంగళవారం రాత్రి మిషన్ భగీరథ నీటిని పైపులైన్ ద్వారా

తరువాయి 8లో

# రైతుల కష్టం దళారుల పాలు



సదాశివనగర్, నవంబర్ 11 (ప్రజాజ్యోతి) : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం అధికారుల అసమర్థత వల్ల ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న పంట దళారుల పాలవుతుందని ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ఆరోపించారు. ఉమ్మడి సదాశివనగర్ మండలంలో ఎంతో ఆరబాటంతో మొక్కజొన్న కొనుగోలు సెంటర్లను ప్రారంభించారు. ఇంతవరకు ఎక్కడ కాంటలు చేయడం లేదని అన్నారు. గత నెల రోజులుగా మొక్కజొన్నలు ప్రభుత్వం కాంటాలు చేయకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగళవారం రైతుల విన్నపం మేరకు ఆయా గ్రామాల్లో పర్యటించిన మాజీ జడ్పిటిసి రాజేశ్వరరావు ఫోన్లో అధికారులతో మాట్లాడా రు. ప్రభుత్వం కొంటుందా లేదా చెప్పాలని అధికారులను నిలదీస్తే కాంటాలు ప్రారంభిస్తామంటారు కానీ ప్రజా ప్రతినిధుల అసమర్థత, అధికారం నిర్లక్ష్యం వల్ల రైతుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆరోపించారు. రైతులు ప్రభుత్వం పై నమ్మకాన్ని సమ్మగిల్లి 1800 నుంచి 1900ల రూపాయలకే దళారులకు విక్రయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇటీవల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ను కలిసి విన్నవించిన ఫలితం లేదని అన్నారు. ఇప్పటికైనా రైతులు ధైర్యంగా ఉండాలని 24 గంటల్లో కాంటాలు ప్రారంభం కాకపోతే బిఆర్ఎస్ పక్షాన ఆందోళన చేపడుతామని రైతులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనసూయ రమేష్, జిల్లా బీసీ నాయకుడు సాయ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గొల్ల మల్లయ్య, గడీల దత్తురావు, పండరి, సుధాకర్ రావు, గంగాధర్ తదితరులున్నారు



# పిట్లం పోలీస్ స్టేషన్‌ను అకస్మాత్తుగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

*** సిబ్బంది పనితీరును స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 11 (ప్రజాజ్యోతి) : మంగళవారం పిట్లం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మాత్తుగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది అందరితో మాట్లాడారు. వారి పనితీరును స్వయంగా పరిశీలించారు. స్టేషన్‌లోని రికార్డులు,లాక్అప్ రూమ్, మెన్ రెస్ట్ రూమ్, పార్కింగ్ ప్రదేశాలు, పరిసరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. అదేవిధముగా విధి నిర్వహణ, ప్రజలతో మర్యాదపూర్వక, సేవాభావం గల వ్యవహార శైలి ఉండాలని ఎస్పీ సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ. ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేయడం ప్రతి పోలీస్ సిబ్బంది బాధ్యత అని, విధుల్లో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డయల్-100 కాల్స్‌కు బ్లూ కోల్ట్స్ సిబ్బంది తక్షణ స్పందన ఇవ్వాలని, అత్యవసర సేవల్లో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా,



ఆహ్లాదకరంగా ఉంచాలని సూచించారు. బ్లూ కోల్ట్, పెట్రోలింగ్ విధులను క్రమం తప్పకుండా నిర్వహించి దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా నిరోధించాలని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను తరచుగా చేపట్టి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. తదుపరి, సిబ్బంది వారికి కేటాయించిన గ్రామాలపై పూర్తి సమాచారం సేకరించి, ప్రజల్లో సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, బాల్య వివాహాలు, మూడనమ్మకాలపై విస్తృత అవగాహన కల్పించాలని ఎస్పీ ఆదేశించారు. బాధితులకు తక్షణ న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి ఆలస్యం జరగకూడదని ఆదేశించారు. సిబ్బంది ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే వాటిని పై అధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డిఎస్పీ బి. విట్టల్ రెడ్డి, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతయ్య, పిట్లం ఎస్సై పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మేడిపల్లిలో ఐకేపీ వరి కొనుగోలు కేంద్రం పరిశీలించిన అధికారులు

గాంధారి, నవంబర్ 11 (ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని మేడిపల్లి గ్రామంలో మంగళవారం రోజు ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని డీఆర్‌డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ సురేందర్, మార్కెటింగ్ డిపిఎం సాయిలు, ఏపిఎం ప్రసన్నకుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు కేంద్రంలో తేమ శాతం, ధాన్యం నాణ్యత, కొనుగోలు విధానాలను పరిశీలించారు.గ్రామ సంఘం అధ్యక్షురాలు లింగమ్మ, వివోఏలు పఠాన్ గౌస్ ఖాన్, పుష్పలత, రాజు, రైతులు తదితరులు ఈ సందర్భనలో పాల్గొన్నారు. అధికారులు రైతులతో మాట్లాడి, సరైన తేమ శాతం ఉన్న వరినే కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే కేంద్రంలో సక్రమమైన రికార్డులు, తూకం యంత్రాలు సరిగ్గా పనిచేస్తున్నాయో లేదో తనిఖీ చేశారు.

# మైనారిటీ పాఠశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



ఎల్లారెడ్డి, నవంబర్ 11 (ప్రజా జ్యోతి) : ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ బాలుర పాఠశాలలో మంగళవారం భారత దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవం మరియు మైనార్టీ సంక్షేమ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ మహమ్మద్ రఫత్ స్థానిక ఎంపీడీవో తహేరా బేగం, మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్, మాజీ జెడ్పిటిసి గయాజుద్దీన్ తదితరులతో కలిసి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వాతంత్రోద్యమంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ పాత్ర, సమాజంలో విద్య యొక్క ప్రాముఖ్యతను వక్తలు విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. పాఠశాలలో ఉత్తమ సేవలు అందించిన పలువురు బోధన బోధనేతర సిబ్బందిని సన్మానించారు. సమ్మేటివ్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. విద్యార్థులు ఆటపాటలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రకాష్,మైనార్టీ నాయకులు సయ్యద్ మీర్, గౌస్, అబ్దుల్ రజాక్, ఉపాధ్యాయులు బాలరాజ్, మంజూర్ ఖాన్, ప్రవీణ్ కుమార్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# బిచ్కుందను ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తా







*** ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు**

మద్నూర్, నవంబర్ 11, ప్రజా జ్యోతి : మంగళవారం రోజు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు బిచ్కుంద సెంట్రల్ లైటింగ్ పనుల పురోగతిపై మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ.. బిచ్కుంద సెంట్రల్ లైటింగ్ పనులు ఖచ్చితంగా పూర్తి చేస్తామని తెల్పి చెప్పారు.. నియోజకవర్గంలోని మొట్ట మొదటి మున్సిపాలిటీ అయిన బిచ్కుందను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని చెప్పారు..అయితే సెంట్రల్ లైటింగ్ పనుల జాప్యానికి గల కారణాలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు వివరించారు. ఎలక్షన్స్ ముందు మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే కేవలం తన రాజకీయ లబ్ది కోసం కాంట్రాక్టు అవ్వకుండానే ఆగ మేఘాల మీద సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేసాడని చెప్పారు.. బిచ్కుంద ప్రజలను మభ్యపెడుతూ రాజకీయ పబ్బం గడుపుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పనులు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్ను తొలగించి కొత్తకాంట్రాక్టర్ కు పనులు అప్పగించడం జరిగిందని చెప్పారు.. ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి ఏడు ఎనిమిది నెలల సమయం పట్టిందని తెలిపారు..సెంట్రల్ లైటింగ్ పనులు అన్ని శాఖల సమన్వయంతో చేయాల్సి ఉంటుందని అన్నారు.. అదే సమయంలో జన జీవనానికి ఎటువంటి ఆటంకం కలగకుండా,ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చేయాల్సి ఉంటుంది కాబట్టి పనులలో కొంత ఆలస్యం జరుగుతుందని వరించారు.. బిచ్కుంద ప్రజలు సహకరిస్తే వీలైనంత త్వరగా పనులు పూర్తి చేస్తామని చెప్పారు..బిచ్కుంద మున్సిపాలిటీ అభివృద్ధి కోసం చిత్త శుద్ధితో పని చేస్తున్నామని.. మున్సిపాలిటీ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు 15 కోట్లు మంజూరు అయ్యాయని, భవిష్యత్ లో మరిన్ని నిధులు తీసుకొస్తామని చెప్పారు.. శాశ్వత త్రాగునీటి వ్యవస్థ ఏర్పాటు చేయడానికి నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, అదేవిధంగా టౌన్ ప్లానింగ్ కు సంబంధించి కూడా టెండర్స్ ప్రక్రియ పూర్తి అయినట్లు తెలిపారు..అభివృద్ధి విషయంలో ఎటువంటి రాజీ పడబోమని, పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతామని అన్నారు..రాజకీయ నిరుద్యోగులు, అవకాశవాదులు చేస్తున్న విమర్శలు పట్టించుకోవద్దని సూచించారు.



# మాల్తుమ్మెద విత్తనోత్పత్తి క్షేత్రంలో...
# దాన్యం వేలం

నాగిరెడ్డిపేట్, నవంబర్ 11(ప్రజా జ్యోతి): మాల్తుమ్మెద ప్రభుత్వ విత్తనోత్పత్తి క్షేత్రంలో డిఏఓ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో విత్తన క్షేత్రానికి సంబంధించిన ధాన్యానికి మంగళవారం వేలం పాట నిర్వహించారు.ఈ వేలంలో నలుగురు సభ్యులు పాల్గొనగా మండలంలోని తాండూర్ గ్రామానికి చెందిన తుమ్మల ఆగమయ్య క్వింటల్ ధాన్యానికి 1910 రూపాయల చొప్పున వేలం పాట దక్కించుకున్నారని విత్తన క్షేత్రం ఎడిఈ ఇంద్రసేన్ తెలిపారు. ప్రభుత్వ విత్తనోత్పత్తి క్షేత్రంలో గతంలో 2021 22 సంవత్సరంలో ఉత్పత్తి చేసిన 770.50 క్వింటాళ్ల దాన్యం విత్తనాలకు పనికి రాకపోవడంతో ఈ ధాన్యానికి వేలం వేశారు.గతంలో విత్తనోత్పత్తి క్షేత్రంలో ఉత్పత్తి చేసిన దొడ్డు రకం దాన్యాన్ని విత్తనాల కోసం బస్తాల్లో నింపి సిద్ధం చేసి నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలంలోని మునిపల్లి లోని కోల్డ్ స్టోరేజి లో భద్రపరిచారు. అట్టి దాన్యం విత్తనాలకు పనికి రాదని వాటిని నాన్ షీడ్ కింద భావించి వేలం వేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ తెలంగాణ సీడ్స్ రఘు, ఏడీఏ లక్ష్మీ ప్రసన్న,ఏఓ లు ఆచరిత,సాయికిరణ్,సంతోష్ కుమార్,ఏఈవో శ్యామ్ సుందర్ రెడ్డి, ఎఎంసి కార్యదర్శి శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు సజావుగా సాగేలా చూడాలి జిల్లా కలెక్టర్



కామారెడ్డి రూరల్, నవంబర్ 11 (ప్రజా జ్యోతి) : ధాన్యం కొనుగోలు సజావుగా సాగేలా చూడాలని జిల్లా కలెక్టర్ అసిన్ సంగ్వ న్ అధికారులను ఆదేశించారు ఆయన కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి వివిధ గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను మంగళవారం పరిశీలించారు తేమశాతం తూకం విధానం ధాన్యం విలువల సదుపాయాలపై రైతులు అధికారులను అడిగి తెలుసుకున్నారు మొక్కజొన్న పంట ద్వారా వచ్చే ఆదాయం వివరాలను రైతుల ద్వారా ఆరా తీశారు ఓ రైతు కొనుగోలు కేంద్రం వద్ద తన కొడుకుతో కనిపించడంతో పాఠశాలకు ఎందుకు వెళ్లలేదని అడిగారు పిల్లలను పనికి తీసుకురావద్దని ప్రతిరోజు పాఠశాలలకు పంపించాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 427 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు ఒక లక్ష 23 తొమ్మిది వందల తొంబై మూడు మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు ఇందులో 59 వేల ఒక వంద 62 మెట్రిక్ దొడ్డు రకం 64831 టన్నుల సన్నరకం ధాన్యాన్ని 11196 మంది రైతుల నుంచి సేకరించామన్నారు తొక్క 145 కోట్ల రైతుల ఖాతాలను జమ చేయడం జరిగిందన్నారు అలాగే 18 మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేయడం 13 కేంద్రాలను ప్రారంభించినట్లు వివరించారు వీటి ద్వారా 2149.5 క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ ట్రైనింగ్ కలెక్టర్ రవితేజ బి సి ఎస్ ఓ వెంకటేశ్వర్లు బియ్యం శ్రీకాంత్ ఏఈఓ దేవేంద్ర మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుదర్శన్ రావు క్యాబ్ ఇన్చార్జి శివకుమార్ సొసైటీ ఇన్చార్జి శ్రీకాంత్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# సైన్స్ ల్యాబ్ మరియు అటల్ టింకరింగ్
# ల్యాబ్ ప్రారంభోత్సవం

కామారెడ్డి రూరల్, నవంబర్ 11 ప్రజా జ్యోతి : పిఎంశ్రీ చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలోఅటల్ టింకరింగ్ ల్యాబ్ నుకామారెడ్డి మండల విద్యాధికారి శ్రీ ఎల్లయ్య గారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది మరియు సైన్స్ ల్యాబ్ ను కామారెడ్డి జిల్లా సైన్స్ అధికారి అయినా శ్రీ సిద్ధిరాంరెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగినది .ఇట్టి కార్యక్రమంలో వారి ఇరువురు సైన్స్ యొక్క ప్రాముఖ్యత వివరించడం జరిగింది ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన విషయ పరిజ్ఞానం గల ఉపాధ్యాయులు ఉంటారని మరియు ప్రభుత్వము ఈ విధంగా మంచి అవకాశాలను కల్పిస్తుందని వీటిని బాల బాలికలు సద్వినియోగం చేసుకొని సమాజానికి బాగుపడే విధంగా విద్యార్థులు తయారు కావాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయి రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్ రావు గారు మరియు సీనియర్ ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి, బుచ్చిరెడ్డి, ప్రవీణ్ ,రామకృష్ణ మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



గాంధారి, నవంబర్ 11 (ప్రజాజ్యోతి) : గాంధారి మండల కేంద్రంలో మంగళవారం రోజు స్థానిక ఎమ్మెల్యే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మదన్ మోహన్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాదిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, సుమారు రూ.85,000 విలువైన చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లైని రమేశ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఆకుల లక్ష్మణ్ గాంధారి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు,తూర్పు రాజు మాజీ ఎంపీటీసీ,సంగని బాబా గాంధారి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నీల రవి మండల కాంగ్రెస్ కో ఆర్డినేటర్,సంగని బాలయ్య సీనియర్ నాయకులు, బొమ్మని బాలయ్య గాంధారి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, గడ శంకర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఎండ్రాల గోపాల్ సీనియర్ నాయకులు, పత్తి కుమార్, పర్వేజ్ మైనారిటీ నాయకులు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బాంబు పేలుళ్ల బాధితులకు
# బీజేపీ నాయకుల శ్రద్ధాంజలి



బాన్సువాడ (బీర్కూర్) ఆర్ సి, నవంబర్ 11 (ప్రజా జ్యోతి) : దేశ రాజధాని ఢిల్లీలో చోటుచేసుకున్న బాంబు పేలుళ్లలో ప్రాణాలు కోల్పోయిన నిరపరాధ ప్రజలకు బీర్కూర్ మండలంలో బీజేపీ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించి, బాధిత కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఉగ్రవాదాన్ని ఖండిస్తూ, ఈ పేలుళ్లకు కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల చిత్రపటాలను దహనం చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాగేల్ల సాయికిరణ్, మండల ప్రధాన కార్యదర్శి మల్లెల యోగేశ్వర్, మండల ఉపాధ్యక్షులు వడ్ల బసవరాజ్, యువ మోర్చా అధ్యక్షుడు కొట్టె వినీష్, సీనియర్ నాయకులు బీరుగొండ,సాయిబాబ,పండరి,కార్యకర్తలు రాజు, విట్టల్, నాగేష్, ప్రవీణ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.




## సోషలిస్ట్ సమాజం కోసం
# విద్యార్థులు కంకణ భద్ధులు కావాలి

*** పిడిఎస్యు మాజీ నాయకులు అడ్వకేట్ జేఏసీ చైర్మన్ జగన్నాథం పిలుపు**

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 11 (ప్రజాజ్యోతి) : సోషలిస్ట్ సమాజం కోసం విద్యార్థులు కంకణ భద్ధులు కావాలని, మాజీ పిడిఎస్యు నాయకులు అడ్వకేట్ జేఏసీ చైర్మన్ జగన్నాథం విద్యార్థి లోకానికి పిలుపును ఇచ్చారు. మంగళవారం రోజున కామారెడ్డి జిల్లా కేంద్రంలో పిడిఎస్యు స్థానిక కార్యాలయంలో పిడిఎస్యు జిల్లా మహాసభల సందర్భంగా విలేకరుల సమావేశం పిడిఎస్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థులు సమాజంలో భాగమే అయినందున సమాజం పట్ల బాధ్యతయుతమైన పాత్రను నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. అందుకే "గ్రామాలకు తరలండి" అని ప్రజల్లో మేకంఐ వారి బాతుకు పోరాటల్లో వారి భాధ తప్త భ్రతుకు పోరాటల్లో బుజం బుజం కలిపి పనిచేయాలి అన్నారు. సమాజంలో ధనిక, పేద అంతరాలు పెరిగి పోతున్నాయని ప్రజలంత సమానంగా ఉండే సమాజ నిర్మాణం విద్యార్థుల కర్తవ్యం కావాలి అన్నారు. నేడు కార్పొరేట్ మతోన్మధం పేరిగి సమాజంలో ప్రజల మధ్య చిచ్చుపెడుతుంది అన్నారు. పెట్టుబడి దారి సమాజంలో నిరుద్యోగం, పేదరికం మరింత పెరిగి పోతున్న సందర్భంలో విద్యార్థుల పై మరింత గురుతరమైన బాధ్యత ఉంది అన్నారు. ప్రపంచ వ్యాపితంగా ప్రజాస్వామిక ఉద్యమాలకు, సోషలిస్ట్ ఉద్యమాలకు అనుకూలతమైన వాతావరణం ఉంది అని విద్యార్థులు ప్రజాపోరాటల్లో మమేకం ఐపోరాడిల్సిన అవసరం ఉంది అన్నారు. పిడిఎస్యు విద్యార్థుల్లో శాస్త్రీయ చదువులు కావాలి అని విద్యార్థులలో మమేకంఐ పనిచేస్తుంది అన్నారు. నవంబర్ 28,29 తేదీల్లో కామారెడ్డి లో జరిగే పిడిఎస్యు నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త 23వ, మహాసభలను, ఖమ్మం లో డిశంబర్ 5,6,7 తేదీల్లో జరిగే రాష్ట్ర 23వ, మహాసభలను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విక్షణం సంపాదకులు వేణుగోపాల్, డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విజయరామరాజు, సీపీఐ(ఎం.ఎల్.) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ప్రభాకర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ రాష్ట్ర నాయకులు దేవారం పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు నరేందర్, జిల్లా కార్యదర్శి సురేష్, జిల్లా నాయకులు శ్రీకాంత్, రాకేష్, శ్రీనివాస్, వేణు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు



## సీతయిపల్లి లో ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని
# పరిశీలించిన జిల్లా అధికారులు

గాంధారి, నవంబర్ 11 (ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని సీతాయిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం రోజు కామారెడ్డి జిల్లా డిఆర్డిఏ పిడీ సురేందర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి కొనుగోలు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు.పిడీ సురేందర్‌తో పాటు మార్కెటింగ్ డిపిఎం సాయిలు, ఏపీఎం ప్రసన్నకుమార్, సీసీలు కాంతిరెడ్డి, రమేష్ రాథోడ్, రాజయ్య, శేఖర్, వివోఏలు పఠాన్ గౌస్ ఖాన్, సర్వాపూర్ రాజు, భార్గవి, పుష్ప, అలాగే గ్రామ సంఘం అధ్యక్షురాలు సాయవ్వ, సభ్యులు గంగామణి, బికే రవి, రైతులు రాస్పల్లి గంగమల్లు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి కొనుగోలు జరగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు ప్రభుత్వంపై నమ్మకం ఉంచి ధాన్యం విక్రయించాలని కోరారు.

## కామారెడ్డి బస్టాండ్, రైల్వే స్టేషన్ మరియు వివిధ రద్దీ ప్రదేశాలలో

# పోలీసుల ముమ్మర తనిఖీలు

*** జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 11 (ప్రజాజ్యోతి) : సోమవారం ఢిల్లీలో పేలుడు జరిగిన దృష్ట్యా ముందస్తు చర్యలుగా ఈ తనిఖీలు చేపట్టడం జరిగింది. అనుమానిత వ్యక్తులు, అనుమానాస్పద వస్తువులు లేదా వాహనాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగలరు.









## చిన్న మల్లారెడ్డి పాఠశాలలో ఆటల పోటీలు

కామారెడ్డి రూరల్, నవంబర్ 11 (ప్రజా జ్యోతి) : ఈరోజు చిన్న మల్లారెడ్డి పిఎం శ్రీ బాలుర ఉన్నత పాఠశాలలో పి ఎంశ్రీ క్రీడల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు నాలుగు జట్లుగా విభజించి జూనియర్ సబ్ జూనియర్ విభాగాల్లో ఆటలు ఆడించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కామారెడ్డి చైర్పర్సన్ శ్రీమతి లక్ష్మి రాజా గౌడ్ గారు ప్రారంభించడం జరిగింది మరియు శ్రీ ఆనందరావు గారు మాజీ సర్పంచ్ పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి పాల్గొన్నారు క్రీడలు మనిషినీ దృఢంగా చేస్తాయని ఆకాంక్షించడము జరిగింది



## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

ఎల్లారెడ్డి, నవంబర్ 11(ప్రజా జ్యోతి) : ఎల్లారెడ్డిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి భారత మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప విద్యావేత్త దేశంలో ఆధునిక విద్యా వ్యవస్థకు దారులు వేశారన్నారు. ఆయన స్ఫూర్తితో విద్యార్థులు ఎదగాలని కొరకు. భారత మొదటి విద్యా మంత్రిగా విద్యా వ్యవస్థకు ఆజాద్ చేసిన కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శివ కుమార్, నాగనీక,అరుణ్ కుమార్ ప్రభాకర్ రావు, చంద్రకాంత్, రాణి, గంగారెడ్డి, సిద్ధురాజు, కృష్ణ ప్రసాద్, గోదావరి, శశిధర్, సంతోష్, రాజు, సురేష్ రెడ్డి, సంగీత, కీర్తి స్వప్న, కిరణ్ కుమార్, దశరథ్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వాడకం నిషేధం

## బ్రెస్ట్ క్యాన్సర్ పైన విద్యార్థులకు అవగాహన సదస్సు




నిజామాబాద్ రూరల్:నవంబర్ 11 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాల అండ్ కళాశాలలో డ్రగ్స్ వాడక నిషేధం, బెస్ట్ క్యాన్సర్ పైన అవగాహన సదస్సు నిర్వహించిన ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ అరవింద్. యువత భవిష్యత్తు రక్షణ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా మెడికల్ ఆఫీసర్స్ అరవింద్, ప్రణవి విచ్చేసి విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, ఆరోగ్యంపై వాటి ప్రభావం వాటి వాడకం వల్ల ఎదురయ్యే చట్టపరమైన పరిణామాల గురించి వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు మంచివారి సహవాసం, క్రీడలు, పుస్తకాలు, సృజనాత్మక కార్యకలాపాల ద్వారా మాదకద్రవ్యాల ఆకర్షణకు దూరంగా ఉండాలని సూచించారు. బాలికలు ఆరోగ్యం పై చైతన్యంగా ఉండాలని, సిగ్గుపడకుండా వైద్య సలహాలు తీసుకోవడం అవసరమని సూచించారు. విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని డ్రగ్స్ వాడకాన్ని పూర్తిగా నిరోధించేందుకు ప్రతిజ్ఞ చేశారు.ఆడపిల్లలకు బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన మెడికల్ ఆఫీసర్ ప్రణవి మాట్లాడుతూ.. బ్రెస్ట్ క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించడం ద్వారా పూర్తిగా నయం చేయడం సాధ్యమవుతుంది. క్రమం తప్పకుండా తన శరీరంలో మార్పులను గమనించడం, ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం మరియు వైద్య పరీక్షలు చాలా ముఖ్యం" అని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. బాలికలు ఆరోగ్యంపై చైతన్యంగా ఉండాలని, సిగ్గు పడకుండా వైద్య సలహా తీసుకోవడం అవసరమని సూచించారు.విద్యార్థినులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్రశ్నలు అడిగి, ఆరోగ్య రక్షణపై అవగాహన పెంపొందించుకున్నారు. కార్యక్రమం ముగింపులో అందరికీ బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన పత్రికలు పంపిణీ చేయబడాయి.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అరవింద్, ప్రణవి, సూపర్వైజర్ మాండోదరి, రమేష్, ఏఎన్ఎం స్వరూప, ఆశ వర్కర్, ప్రధాన ఉపాధ్యాయులు గడ్డం రాజేష్ రెడ్డి, ఉప ప్రధానోపాధ్యాయులు సౌమిత్రి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డీసీసీబీ డైరెక్టర్ సాయికుమార్



గాంధారి, నవంబర్ 11 (ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీసీబీ డైరెక్టర్ సాయికుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తమ ధాన్యాన్ని తప్పనిసరిగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే విక్రయించాలని, మధ్యవర్తులు, దళారుల ఇచ్చి మోస పోవద్దని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు జరుగుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.రైతులు సమయానికి పంటను కొనుగోలు కేంద్రాలకు తరలించి, సహకరించాలని సాయికుమార్ విజ్ఞప్తి చేశారు.

## రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



ఇందల్వాయి, నవంబర్ 11,(ప్రజా జ్యోతి న్యూస్ ): అర్ధరాత్రి రైలు ఢీకొని గుర్తు తెలియని యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని ఇందల్వాయి రైల్వే గేట్ వద్ద అర్ధరాత్రి రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఆర్పీఎఫ్ పోలీసులు మంగళవారం ఉదయం తెలిపారు. ఈ సందర్భంగా మృతుడి వివరాలు సేకరించగా యువకుడి చేతి పై సురేష్ అని రాసి ఉందని తెలిపారు. మృతి చెందినా వ్యక్తి శరీర భాగాలు విడివిడిగా పడి గుర్తుపట్టలేని విదంగా ఉందని అయన తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## మైనారిటీ గురుకులాన్ని సందర్శించిన జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 11 (ప్రజాజ్యోతి) : మైనారిటీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల కళాశాలను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జయరాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వంటగది, భోజనశాలను పరిశీలించి, ఆహార నాణ్యతను, పరిశుభ్రతను పరిశీలించారు. హాస్టల్‌లో విద్యార్థినులతో మాట్లాడి వారి వసతులపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వారితో కలిసి భోజనం చేసి విద్యార్థులను ప్రోత్సహించారు. గురుకుల నిర్వాహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన అధికారి, మంచి సేవలు కొనసాగించాలని సిబ్బందిని సూచించారు.

## ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో తాగి వాహనాలు నడిపి దొరికిన ఇద్దరికి జైలు శిక్ష




ఇందల్వాయి, నవంబర్ 11 (ప్రజాజ్యోతి) : ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన

1) కాట్రోత్ రవి తండ్రి.మోహన్, వయస్సు: 32 సంవత్సరాలు, కులం: ఎస్టి, మేఘ్య నాయక్ తండ, ఇందల్వాయి మండలం తండ్రి

2) లౌడియా నరసయ్య తండ్రి లక్ష్మణ్, వయస్సు: 50 సంవత్సరాలు, కులం: ఎస్టి వృత్తి : వ్యవసాయం పాటి తాండా, ఇందల్వాయి మండలం.

అనే ఇద్దరిని ఈరోజు కోర్టులో హాజరుపరచగా స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అయిన అహ్మద్, (స్పెషల్ ఎక్సైజ్ కోర్ట్) నిజామాబాద్ న్యాయమూర్తి గారు మొదటి వ్యక్తికి 7 రోజులు జైలు శిక్ష విధించడం జరిగింది, రెండవ వ్యక్తికి 4 రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది, మరొక ముగ్గురికి ఒక్కొక్కరికి 11000 చొప్పున మొత్తం 33,000 జరిమానా విధించడం జరిగింది, తాగి వాహనాన్ని నడపడం సూచించారు చట్టరీత్యా నేరం కావున తాగి వాహనాలు నడపకండి. వాహనదారులకు జి. సందీప్ సూచించారు.

# యాసంగి సాగు కోసం 4 లక్షల ఎకరాల్లో ప్రణాళిక

*** జిల్లా వ్యవసాయశాఖ అధికారి మోహన్ రెడ్డి.**





నాగిరెడ్డిపేట్,నవంబర్11(ప్రజాజ్యోతి): కామారెడ్డి జిల్లాలో యాసంగి సీజన్‌లో సుమారు 4 లక్షల 04,వేల 555 ఎకరాల్లో వివిధ పంటలు సాగు కోసం ప్రణాళికలు ఖరారు చేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన నాగిరెడ్డిపేట మండలం మాలుతుమ్మెద విత్తనోత్పత్తి క్షేత్రంలో నిర్వహించిన దాన్యం వేలం పాటలో పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ యాసంగిలో జిల్లాలో అన్ని జలాశయాలలో నీరు పుష్కలంగా ఉందని,అలాగే భూగర్భజలాలు కూడ బాగానే ఉన్నాయని పేర్కొన్నారు.అందు వల్ల జిల్లాలో పంటలు ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసే అవకాశం ఉందని తెలిపారు. అందుకోసం జిల్లాలో 4 లక్షల 04,వేల 555 ఎకరాల్లో పంటలు సాగవుతాయని ఆయన అన్నారు. ఇందులో వరి పంటలు 2,46,500,ఎకరాలు, గోధుమలు 720 ఎకరాలు, జొన్నలు 72,200, మక్కలు 34,420, మినుములు 38,500 తో పాటు 4,04,595 ఎకరాల్లో పంటలు సాగు అయ్యే అవకాశాలున్నాయని డివిఓ తెలిపారు. కాగా సాగుకు అవసరమైన విత్తనాలు కూడా అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు.78,000 వేల క్వింటాళ్ల వరి విత్తనాలు, 3400 క్వింటాళ్ల మక్క విత్తనాలు, 11,400 క్వింటాళ్ల మినుముల విత్తనాలు, 3,750 క్వింటాళ్ల జొన్న విత్తనాలు, అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

**ఎరువుల అవసరాలు ఇలా..**

యాసంగి సాగు కోసం అవసరమైన ఎరువులు, ఫెస్టి సైడ్ మందులు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 10000 మెట్రిక్ టన్నుల డీఏపి, 12000 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 8000 మెట్రిక్ టన్నుల ఎంవోపి ఎరువులు, 5000 మెట్రిక్ టన్నుల ఎస్ఎస్ పి, 39,000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరవుతాయని,ఈమేరకు ఎరువులు, విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి మోహన్ రెడ్డి. తెలిపారు.

*** జిల్లాలో పంట నష్టం వివరాలు ప్రభుత్వానికి నివేదిక పంపాం**

జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలో 26,821 మంది రైతులకు చెందిన 26,429 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో జరిగిన పంట నష్టం వివరాలను ప్రభుత్వానికి పంపించినట్లు ఆయన తెలిపారు. అలాగే జిల్లాలో పీఏసీఎస్, ఐకేపీ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటివరకు 1 లక్షా 23 వేల 992 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు ఆయన తెలిపారు.అలాగే మాలుతుమ్మెద విత్తన క్షేత్రంలో యాసంగి లో 30 ఎకరాల్లో వరి పంట, 20 ఎకరాల్లో జనుము పంట సాగుచేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ లక్ష్మి ప్రసన్న, ఏవోలు సాయికిరణ్, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవు

ఇందల్వాయి, నవంబర్ 11,(ప్రజా జ్యోతి న్యూస్ ): మండల కేంద్రంలోని ఇందల్వాయి రేంజ్ పరిధిలో గన్నారం బీట్ యందు గల మేఘ్యానాయక్ తాండ గ్రామపంచాయతీ పరిధిలో ని అటవీ ప్రాంతంలో ప్లాంటేషన్ను ధ్వంసం చేసి అటవీ భూమిని చదును చేస్తున్నా వారి పై పిడి యాక్టు కేసులు నమోదు చేసి వారిని కఠినంగా శిక్షించబడునున్నట్లు అటవీ రేంజ్ అధికారి రవి మోహన్ బట్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ భూమిలోని అక్రమంగా ప్లాంటేషన్ నందు చెట్లు నరికి అట్టి తండాకు చెందిన కొందరు వ్యక్తులు అటవీ భూమిలోని ప్లాంటేషన్ నందు చెట్లను నరికి వేసి భూమిని కబ్జా చేస్తున్న తరుణంలో తిరుమలయ్య తాండకు చెందిన బాబు సింగ్, దర్ సింగ్, సురేందర్, అమీనా, గోప్య రాములు, హిరామన్,హిరామన్, బన్స్య, పూర్యా నాయక్, వారిపై కేసులు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. ఎవరైనా అడవి భూములను కబ్జా చేసిన కలపను స్మగ్లింగ్ చేసిన కఠిన చర్యలు కఠిన చర్యలు తీసుకుంటామని వారిపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.





భూమిని చదును చేస్తున్న క్రమంలో మేఘ్య నాయక్ తాండ గ్రామపంచాయతీ పరిధిలోని తిరుమలయ్య

## నెట్ బాల్ ఎస్ జిఎఫ్ అండర్17 విభాగంలో

# రాష్ట్రస్థాయికి ఎంపికైన కోనసమందర్ విద్యార్థిని



కమ్మర్ పల్లి, నవంబర్ 11 (ప్రజా జ్యోతి) : కమ్మర్‌పల్లి మండలం కోనసముందర్ గ్రామానికి గర్వకారణంగా నిలిచింది జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని పి. సాహిత్య.ఉమ్మడి నిజామాబాద్,కామారెడ్డి జిల్లాల స్థాయిలో తీర్నన్నపల్లి గ్రామంలో ఇటీవల నిర్వహించిన నెట్‌బాల్ టోర్నమెంట్ సెలెక్షన్‌లో తన అద్భుత ప్రతిభతో మెరిసి,సాహిత్య ఎస్‌జీఎఫ్ అండర్,17 రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.మధుపాల్,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మెల్ల గంగాధర్, ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు,జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు,విద్యార్థులు ఆమెను ఘనంగా అభినందించారు. ఫిజికల్ డైరెక్టర్ బి.రమేష్ గౌడ్ మాట్లాడుతూ, సాహిత్య తన క్రమశిక్షణ, కృషి,క్రీడాపట్ల ఉన్న ఆసక్తితో ఈ స్థాయికి చేరుకుంది.రాబోయే నవంబర్ 21, 22, 23 తేదీల్లో నల్గొండలో జరిగే రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో కోనసముందర్ పాఠశాల ప్రతిష్టను మరింత ఎత్తుకు తీసుకెళ్తుందని మేము విశ్వసిస్తున్నాం,అని తెలిపారు. సాహిత్య తల్లిదండ్రులు ఉప్పల ప్రసాద్,లావణ్య తమ కుమార్తె సాధనపై ఆనందం వ్యక్తం చేస్తూ,మా బిడ్డ చిన్నప్పటి నుంచే క్రీడలపై ఆసక్తి చూపింది.పాఠశాల గురువుల ప్రోత్సాహంతోనే ఈ స్థాయికి చేరుకుంది. రాష్ట్రస్థాయిలో కూడా అద్భుత ప్రతిభ కనబరుస్తుందనే నమ్మకం ఉంది,అని పేర్కొన్నారు. సాహిత్య ఈ విజయంతో కోనసముందర్ గ్రామం ఆనందోత్సాహాలతో మునిగిపోయింది. గ్రామ ప్రజలు ఆమెను అభినందిస్తూ పాఠశాలకు,గురువులకు,తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## నెట్ బాల్ క్రీడలో సత్తా చాటిన తాడ్ బిలోలి విద్యార్థులు

రెంజల్, నవంబర్ 11(ప్రజాజ్యోతి): రెంజల్ మండలం తాడ్ బిలోలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 2025 26 సంవత్సరానికి తీర్మన్ పల్లి అండర్ 17 నెట్ బాల్ నిర్వహించిన క్రీడలలో తాడ్ బిలోలీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచి ఎంపికై నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల పాఠశాల విద్యార్థులతో క్రీడాలతో పోటీలో పాల్గొని నైపుణ్యనీ ప్రదర్శించి తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. తృతీయ స్థానాన్ని కైవసం చేసుకొనీ తాడిబిలోలి గ్రామానికి, పాఠశాలకు పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టిన పాఠశాల విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు రేఖ, పి ఈ టి కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తోటి స్నేహితులు, గ్రామ పెద్దలు, తదితరులు అభినందించారు.



## విద్యార్థులకు చిత్రలేఖనం

# పోటీలు నిర్వహించిన హెల్పింగ్ ఆర్ట్స్ ఫౌండేషన్

నిజామాబాద్ రూరల్, నవంబర్ 11 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం తూంపల్లి ప్రాథమిక పాఠశాలలో మౌలానా అబుల్ కలాం జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా హెల్పింగ్ ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి ప్రశంస పత్రాలను అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి రాములు మాట్లాడుతూ.. హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ వారు విద్య,వైద్యం అలాగే అనేక సామాజిక సేవ కార్యక్రమాల పట్ల వీరు చేస్తున్న సేవలు మరువలేని అని పౌండేషన్ సభ్యులని కొనియాడారు. అనంతరం పౌండేషన్ చైర్మన్ అయినాల శ్రీకాంత్ మాట్లాడుతూ.. మనం ఏ పరిస్థితిలో ఉన్న మనల్ని ఉన్నత స్థానంలో ఉంచే ఏకైక ఆయుధం విద్య ఒకటేనని,



విద్యార్థులు గొప్ప చదువులు చదివి ఉన్నత శిఖరాలనుఅధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రాములుప్రధానోపాధ్యాయులు శంకర్,వి డి సి చైర్మన్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ దేవరాజు, ఫౌండేషన్ సభ్యులు వినోద్,ప్రశాంత్, రాజేందర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## మండల లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా

# తుపాకుల శ్రీనివాస్ గౌడ్

మోర్తాడ్ నవంబర్ 11(ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో మంగళవారం నూతన లయన్స్ క్లబ్ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు లయన్స్ క్లబ్ గవర్నర్ అమర్నాథ్ రావు తెలిపారు. ఎర్గట్ల మండల లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా తుపాకుల శ్రీనివాస్ గౌడ్ కార్యదర్శిగా సనుగుల చిరంజీవి క్యాషియర్‌గా శ్రీరాముల శ్రీనివాస్ సభ్యులుగా గుల్లే రాజేశ్వర్ ఏనుగంటి వెంకటేష్ జక్కని శ్రీధర్ రంగు వెంకట్ గౌడ్ సనుగుల రమేష్ శ్రీరాముల రత్నయ్య లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా గవర్నర్ అమర్నాథ్ రావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుదీర్ బాబు రాజన్న సూర్యనారాయణ మోర్తాడ్ క్లబ్ అధ్యక్షుడు పబ్బ సంజీవ్ గోపిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 20 మందికి

# జైలు 25 మందికి జరిమానా

*** నిజాంబాద్ సిపి పి. సాయి చైతన్య వెల్లడి**

నిజామాబాద్ రూరల్, నవంబర్, 11 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ సిపి సాయి చైతన్య ఆదేశానుసారంతో నిజామాబాద్ డివిజన్ పరిధిలో అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 45 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో పట్టుబడ్డారు. నిజామాబాద్ డివిజన్ పరిధిలో పోలీస్ స్టేషన్ల వారీగా త్రీ టౌన్ 1, ఫోర్త్ టౌన్ 2, నవీపేట్ 2, మాక్లూర్ 1, రూరల్ 2 మోపాల్ 3, డిచ్పల్లి 1, ఇందల్వాయి 2, జక్రాన్పల్లి 2, సిరికొండ 4, వీరికి 2,3,4,7 రోజుల జైలు శిక్ష. నూర్జహాన్ బేగం స్పెషల్ జ్యుడీషియల్ రెండవ క్లాస్ మెజిస్ట్రేట్ జైలు శిక్ష విధించారు. 25 మందికి 2 లక్షల 32 వేల రూపాయల జరిమానాలు విధించారు. నూతనంగా వచ్చిన చట్టాల ప్రకారం తాగి వాహనాలు నడిపిన వారికి ప్రభుత్వం భారీగా జరిమానాలను జైలు శిక్షలను పెంచిందని అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ఎల్ రాజా వెంకటరెడ్డి తెలిపారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలి. పోలీసు వారు వాహనాన్ని తనిఖీ చేసినప్పుడు బండి కాగితాలు చూపించాలి. పోలీస్ ఆజ్ఞలను తూచా తప్పకుండా పాటించాలని చట్టానికి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపడితే కట్టిన చర్యలు తప్పవని వాహనదారులను హెచ్చరించారు.

## జిల్లా గౌడ యువసేన కార్యవర్గానికి

# ఈఆర్ ఫౌండేషన్ సన్మానం



ఆర్మూర్, నవంబర్ 11 (ప్రజాజ్యోతి) : ఆర్మూర్ పట్టణంలోని శ్రీరామ కాలనీ ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, చార్టెడ్ అకౌంటెంట్, బీసీ నాయకుడు ఈరావత్రి రాజశేఖర్ వారి కార్యాలయంలో జిల్లా గౌడ యువసేన కార్యవర్గం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఎన్నికైన జిల్లా గౌడ యువసేన కార్యవర్గం గౌడ సమస్యలపై స్పందిస్తూ పరిష్కారం దిశగా కృషి చేయడాన్ని ఫౌండేషన్ చైర్మన్ అభినందించారు. అంతేకాకుండా ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం చేస్తున్న వారిని అధ్యక్షుడు, కార్యదర్శులు, కార్యవర్గాన్ని ప్రతి ఒక్కరిని శాలువతో సత్కరించారు. బీసీల రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని కోరారు. మమ్మల్ని గుర్తించి మాకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చిన ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ కి జిల్లా గౌడ యువసేన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపారు. సన్మానించిన వారిలో జిల్లా గౌడ యువసేన అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు నరేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యక్షులు సునీల్ గౌడ్, నరేష్ గౌడ్, కార్యనిర్వాహణ కార్యదర్శి నరేందర్ గౌడ్, కోశాధికారి హరీష్ గౌడ్, ముఖ్య సలహాదారు చరణ్ గౌడ్, ఆర్మూర్ రూరల్ మండల అధ్యక్షుడు ఉదయ్ గౌడ్, ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు నారా గౌడ్, రాంప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు


# ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి



నిజామాబాద్ రూరల్: నవంబర్, 11 ప్రజా జ్యోతి : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్‌లోని 317, 318, 319, 320, 321, 362, 363, 364 బూత్‌లలో కాంగ్రెస్ పార్టీ తరపున విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎర్రగడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ ఇన్‌చార్జ్‌లు, పార్టీ శ్రేణులకు అలాగే నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నుంచి వచ్చి ఎర్రగడ్డ డివిజన్‌లో బూత్ ఇన్‌చార్జ్‌లుగా బాధ్యతలు స్వీకరించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున శ్రమించిన సీనియర్ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మీ అందరి కృషి కాంగ్రెస్ పార్టీ విజయానికి బలమైన పునాది వేస్తుంది అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి తెలిపారు.

## పైపులైన్ పనులు పూర్తిచేసి

# మిషన్ భగీరథ త్రాగు నీటిని వదిలిన అధికారులు




నిజామాబాద్ రూరల్, నవంబర్ 11 (ప్రజా జ్యోతి) : పైపులైను పనులను పూర్తి చేసి మంగళవారం రాత్రి మిషన్ భగీరథ త్రాగు నీటిని వదిలిన అధికారులు. నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం కొండూరు కప్పల వాగులో ఆగస్టు నెల 28 ఉదయం భారీ వర్షాలతో వాగు ఉధృతంగా ప్రవహించి మిషన్ భగీరథ త్రాగునీటి పైప్ లైన్ కొట్టుకపోవడంతో, సిరికొండ మండలంలోని గ్రామాలన్నీ త్రాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిషన్ భగీరథ అధికారులు వర్షాలు పడ్డ, ఒకపక్క నీటితో ఆటంకాలు ఎదురైనా, ఎట్టకేలకు పైపులై పూర్తి చేసి మంగళవారం రాత్రి మిషన్ భగీరథ నీటిని పైపులైన్ ద్వారా మండలానికి సప్లై చేశారు. ఈరోజు నుండి మండలంలో మిషన్ భగీరథ నీళ్లు సప్లై అవుతాయని ఏఈ శివకుమార్ మండల ఇంచార్జ్ చారి తెలిపారు. మండల ప్రజలు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాగుల్లో దాగున్న 'ఆరోగ్యం'!

**మారుతున్న జీవనశైలి, ఆహారపుటలవాట్ల కారణంగా చాలామంది చిన్న వయసులోనే పలు ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు. వీటిని దూరం చేసుకోవాలంటే సరైన ఆహార నియమాలు పాటించాలని చెబుతున్నారు నిపుణులు. ముఖ్యంగా రాగుల్ని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాగుల వల్ల ఆరోగ్యానికి చేకూరే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం రండి..**



రాగులతో జావే కాదు.. వివిధ రకాల వంటకాలు కూడా చేసుకోవచ్చు. కొంతమంది వీటిని ఇడ్లీ, దోసెల రూపంలో తీసుకుంటారు. రాగులతో లడ్డూ, కేక్, హల్వా, పూరీ, పరోటా.. వంటివీ చేసుకొని తీసుకుంటుంటారు మరికొందరు. రాగుల్లో శరీరానికి కావాల్సిన ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల పలు ఆరోగ్య ప్రయోజనాల్ని పొందచ్చంటున్నారు నిపుణులు.

**ఎముకల దృఢత్వానికి..**

రాగుల్లో క్యాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకల దృఢత్వానికి తోడ్పడుతుంది. అలాగే దంతాలు గట్టిగా ఉండేలా చేస్తుంది. అందుకే ఎదిగే పిల్లలకు రాగులను క్రమం తప్పకుండా ఇవ్వాలంటున్నారు నిపుణులు. అలాగే వయసు మళ్లిన వారు కూడా రాగులను తీసుకోవడం ద్వారా ఆస్టియోపొరోసిస్ వంటి సమస్యల బారిన పడకుండా జాగ్రత్తపడచ్చంటున్నారు.

**బరువు అదుపులో..!**

అధిక బరువుతో బాధపడే వారు రాగులను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల బరువును అదుపులో ఉంచుకోవచ్చంటున్నారు నిపుణులు. రాగుల్లో ఫైబర్ ఎక్కువగా, కొవ్వు తక్కువగా ఉంటుంది. దానివల్ల రాగులు కొద్ది మొత్తంలో తీసుకున్నా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఫలితంగా ఎక్కువసార్లు ఆహారం తీసుకోవాలన్న కోరిక దరిచేరదు. అదే సమయంలో శరీరానికి కావాల్సిన పోషకాలు కూడా అందుతాయి.

**గ్లూకోజ్ అదుపులో..**

బియ్యం, గోధుమలతో పోలిస్తే రాగుల్లో 'గ్లైసెమిక్ ఇండెక్స్' చాలా తక్కువగా ఉంటుంది. ఫలితంగా రక్తంలోని గ్లూకోజ్ స్థాయులు అదుపులో ఉంటాయి.

**గర్భిణులు, పాలిచ్చే తల్లులకు..**

రాగుల్లో క్యాల్షియంతో పాటు ఫోలిక్ యాసిడ్ కూడా అధికంగా ఉంటుంది. ఇది గర్భిణులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. రాగుల్లో ఉండే ఖనిజాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అలాగే ఇందులో ఉండే క్యాల్షియం, ఐరన్, అమైనో ఆమ్లాలు పాలిచ్చే తల్లుల్లో పాల ఉత్పత్తి పెరగడానికి దోహదం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు.

**అందానికీ..!**

రాగులు కేవలం ఆరోగ్యానికే కాదు.. అందాన్నీ ద్విగుణీకృతం చేస్తాయంటున్నారు నిపుణులు. రాగుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫినోలిక్ ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవి వృద్ధాప్య ఛాయలు దరిచేరకుండా కాపాడతాయి. అలాగే వీటిలో ఉండే అమైనో ఆమ్లాలు చర్మంలో కొలాజెన్ ఉత్పత్తిని పెంచి.. చర్మం ముడతలు పడకుండా చేస్తాయి.